సాక్షి e-paper

Print Email Clip Article Image View

Rate This Article

# వృత్తి నైపుణ్యం కోర్సులపై దృష్టి పెట్టండి



మాట్లాడుతున్న నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటీ హెచ్ఆర్ అవినాష్

చీరాల రూరల్, న్యూస్‌లైన్: విద్యార్థులు వృత్తి నైపుణ్యం కలిగిన కోర్సులపై దృష్టి పెట్టాలని నాగార్జున ఎడ్యుకేషనల్ సొసైటీ హెచ్ఆర్ జీఎస్.అవినాష్ సూచించారు. స్థానిక భారతీ జూనియర్ కళాశాల ఆవరణలో కెరీర్ ఓరియంటెడ్ అండ్ సాఫ్ట్ స్కిల్స్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. అవినాష్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఖురేష్, శ్రీనివాసమూర్తి, హరిరాజు, శ్రీనివాసరావు, కిషన్, ఎస్‌కె.జానీబాషా పాల్గొన్నారు.